క్లుప్తంగా

రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలి

ఏలూరు (టూటౌన్): రాష్ట్రంలోని రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలని బీసీ కులాల ఐకాస సమావేశం కోరింది. స్థానిక అమీనాపేటలోని సంఘం కార్యాలయంలో ఆదివారం జరిగిన సమావేశంలో పలువురు నాయకులు పాల్గొని మాట్లాడారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం వాల్మీకి, బోయ కులాలను ఎస్టీ జాబితాలో చేర్చాలని తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నట్లు తెలిపారు. దేశంలోని చాలా రాష్ట్రాల్లో రజకులు ఇప్పటికే ఎస్సీ జాబితాలో ఉన్నారని గుర్తు చేశారు. ఈ సమావేశంలో బీసీ కులాల ఐకాస అధ్యక్షుడు లంకా వెంకటేశ్వర్లు, నాయకులు కాగిత అచ్యుత్, ఉక్కుసూరి గోపాలకృష్ణ, మార్గాని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ప్రణాళికాబద్ధ సాధనతోనే ఉన్నత స్థానం

ఏలూరు (ఆర్ఆర్‌పేట): విద్యార్థులు ప్రణాళికాబద్ధంగా అభ్యసన చేయడం ద్వారా ఉన్నత స్థానాలు సాధించగలరని నెల్లూరు రవీంద్ర భారతి స్కూల్ జోనల్ ఇన్‌ఛార్జ్ శివారెడ్డి సూచించారు. ఆదివారం స్థానిక నెల్లూరు రవీంద్ర భారతి స్కూల్‌లో 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా శివారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు తాము అనుకున్న లక్ష్యాలను చేరుకోవడానికి క్రమశిక్షణ, అంకితభావం కలిగి ఉండాలని, మంచి చెడుల విచక్షణ జ్ఞానంతో పెద్దలను, గురువులను గౌరవించడం ద్వారా భావిభారత పౌరులుగా తమను తాము తీర్చిదిద్దుకోవాలని పిలుపునిచ్చారు. కింది స్థాయి నుంచి ఉన్నత శిఖరాలకు చేరుకున్న ప్రముఖుల జీవితాలను అధ్యయనం చేసి వారి స్ఫూర్తితో ముందడుగు వేయాలన్నారు. తొలుత పాఠశాల ప్రాంగణంలో సరస్వతి దేవి పూజ నిర్వహించి విద్యార్థులకు ఆశీస్సులు అందచేశారు. కార్యక్రమంలో పాఠశాల ఏజీఎం పీ. కృష్ణ, డీన్ వేమూరి లిల్లీషా, ప్రిన్స్‌పాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఏప్రిల్ 5న చలో ఢిల్లీ

ఏలూరు (టూటౌన్): కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికులు, కౌలు రైతుల సమస్యల పరిష్కారం కోసం, కేంద్రంలోని మోదీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఏప్రిల్ 5న చలో ఢిల్లీ కార్యక్రమం పేరిట జరుగుతున్న కార్మిక, కర్షక ఐక్యతా ర్యాలీని విజయవంతం చేయాలని కోరుతూ జిల్లా ప్రచార యాత్రను ఏలూరులో ఆదివారం ప్రారంభించారు. ఈ యాత్రను స్థానిక బ్రిడ్జి సెంటర్లో సీఐటీయు సీనియర్ నాయకుడు బి.సోమయ్య జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఏలూరు నగరంలో పలు ప్రాంతాలలో ప్రచార యాత్ర సాగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి డిఎన్‌విడి ప్రసాద్, ఏపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పి.రామకృష్ణలు మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వ తప్పుడు విధానాలకు వ్యతిరేకంగా కార్మిక, కర్షక లోకం ఐక్యతతో ఉద్యమించాలని పిలుపు నిచ్చారు.

ఎస్సీ హోదా తీర్మానం హర్షణీయం

సీఎం వైఎస్ జగన్‌కు దళిత క్రైస్తవుల అభినందనల వెల్లువ

ఏలూరు (టూటౌన్): దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం చేసి పార్లమెంట్‌కు పంపడం పట్ల పలువురు దళిత క్రైస్తవ, ఎస్సీ నాయకులు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు. స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు దాటినప్పటికి క్రైస్తవులకు మత స్వేచ్ఛ హక్కులకు రక్షణ లేకుండా పోయిందని, తక్షణమే దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలని ఇండియన్ దళిత క్రిస్టియన్ రైట్స్ వంటి పలు సంఘాలు సీఎం వైఎస్ జగన్‌కు వినతులు సమర్పించారు. 2009లో నాటి ముఖ్యమంత్రి దివంగత వైఎస్ రాజశేఖర రెడ్డి శాసనమండలి, అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం చేసి పార్లమెంట్‌కి పంపిన విషయాన్ని నాయకులు గుర్తు చేస్తున్నారు. తండ్రి బాటలో నడుస్తున్న ఆయన తనయుడు సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి దళిత క్రైస్తవులను ఎస్సీలుగా గుర్తించాలని కోరుతూ మరోసారి తాజాగా రాష్ట్ర అసెంబ్లీలో తీర్మానం చేసి పార్లమెంట్‌కు పంపడం పట్ల రాష్ట్రంలోని దళిత క్రైస్తవుల్లో సంతోషాలు వెల్లివిరుస్తున్నాయి. ఏ సామాజిక వర్గం వారైనా మతం మారినంత మాత్రాన ఆర్థిక స్థితిగతులు, జీవన ప్రమాణాలు మారిపోవని గుర్తు చేస్తున్నారు. మతం మారితే కులం మారనప్పుడు దళిత క్రైస్తవులకు ఎస్సీ ధ్రువీకరణ పత్రం ఎందుకు ఇవ్వరంటూ ఆయా సంఘాల నాయకులు ఎన్నో ఏళ్ళుగా ప్రశ్నిస్తూ వస్తున్నారు. తాజాగా దళిత క్రైస్తవులను ఎస్సీ జాబితాలో చేర్చాలని తీర్మానం చేసి కేంద్రానికి పంపడం పట్ల ఆయా వర్గాల్లో ఆనందం వెల్లి విరిస్తుంది.



సీఎం వైఎస్ జగన్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న దళిత క్రైస్తవ సంఘం నాయకులు, హోం మంత్రి వనిత

సీఎం వైఎస్ జగన్‌కు అభినందనలు



దళిత క్రైస్తవులను ఎస్సీ జాబితాలో చేర్చాలని కోరుతూ రాష్ట్ర అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం చేసి పార్లమెంటుకు పంపడం గొప్ప విషయం. ఇంతటి ఘన కార్యానికి కారకులైన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి అభినందనలు. మతం సాకుతో ఇంతవరకూ దళిత క్రైస్తవులకు బీసీ–సీ ధృవీకరణ పత్రం ఇస్తూ వస్తున్నారు. దీనివల్ల ఎస్సీ సామాజిక వర్గంలో పుట్టి, మతం మారినందుకు ఎన్నో విధాలుగా నష్టపోతూ వస్తున్నారు. వీరందరికీ సీఎం నిర్ణయం ఒక వరంలా మారనుంది.

డాక్టర్ మెండెం సంతోష్ కుమార్, జాతీయ ప్రధాన కార్యదర్శి,ఏఐఏవైఎస్, ఏలూరు

తీర్మానం చరిత్రాత్మకం



ఎస్సీ సామాజిక వర్గంలో పుట్టి మతం మారినంత మాత్రాన కులం మారదు కదా..? ఎవరైనా ఏదో ఒక కులంలో పుడతారు కానీ మతంలో పుట్టరు కదా..? ఇది గ్రహించిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అసెంబ్లీలో తీర్మానం చేసి పార్లమెంటుకు పంపించడం అభినందనీయం. ఆయనకు రాష్ట్రంలోని యావత్ దళిత క్రైస్తవులు రుణపడి ఉంటారు. దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలని తీర్మానం చేసి పార్లమెంట్‌కు పంపడం చారిత్రాత్మకం.

పాలిమేర హరికృష్ణ, ఎస్సీ సంఘాల జాతీయ నాయకులు, ఏలూరు

దళిత క్రైస్తవులు రుణపడి ఉంటారు



దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కోసం అసెంబ్లీలో తీర్మానం చేసి పార్లమెంటుకు పంపించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి దళిత క్రైస్తవులు ఎంతో రుణపడి ఉంటారు. దీనికి సహకరించిన హోం మంత్రి తానేటి వనిత, మంత్రి మేరుగ నాగార్జున, ఎంపీ నందిగం సురేష్‌లకు ధన్యవాదాలు.

పెరికె వరప్రసాద్, జాతీయ అధ్యక్షులు, ఆలిండియా దళిత క్రిస్టియన్ రైట్స్

ముఖ్యమంత్రి నిర్ణయం హర్షణీయం



ముఖ్యమంత్రి వైఎస్ జగన్ సానుకూలంగా స్పందిస్తూ అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం చేసి పంపించడం అభినందనీయం. రాష్ట్రంలోని దళిత క్రైస్తవులంతా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కు ఎంతో రుణపడి ఉంటారు. మున్నుల జాన్ గురునాథ్, కో–ఆప్షన్ సభ్యులు, ఏలూరు నగరపాలక సంస్థ

నేడు ఉద్యోగుల కుటుంబాలకు పరామర్శ

ఏలూరు(మెట్రో): కోవిడ్ తదితర పరిణామాలతో మృతిచెందిన ఉద్యోగుల కుటుంబాలను ఈ నెల 27న ఏపీ జేఏసీ అమరావతి కార్యవర్గ సభ్యులు, వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు పరామర్శించనున్నట్లు జేఏసీ చైర్మన్ కె.రమేష్‌కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం చేస్తున్న కార్యాచరణలో భాగంగా కోవిడ్‌లో మరణించిన ఉద్యోగులు, అదేవిధంగా కోవిడ్ తర్వాత మరణించిన ఉద్యోగులకు సంబంధించి వారి కుటుంబ సభ్యులకు కారుణ్య నియామకం ద్వారా నియమకాలు చేపట్టవలసిన వారు సుమారు 99 మంది ఉన్నారన్నారు. వారి కుటుంబాలను ఆదుకోవాలన్నారు.

దినేష్ సూర్యకు గౌరవ డాక్టరేట్



పాండిచ్చేరి యూనివర్శిటీ నుంచి డాక్టరేట్ అందుకుంటున్న పల్లా దినేష్ సూర్య

ఏలూరు టౌన్: పాండిచ్చేరికి చెందిన గ్లోబల్ హ్యూమన్ పీస్ (జీహెచ్‌పీ) విశ్వవిద్యాలయం ఏలూరు నగరానికి చెందిన మదర్ థెరిస్సా వెల్ఫేర్ సొసైటీ డైరెక్టర్ పల్లా దినేష్ సామాజిక సేవలకు గౌరవ డాక్టరేట్‌ను ప్రదానం చేసింది. నిరుపేదలకు, ఆర్థికంగా బలహీనంగా ఉన్న యువతకు భరోసా కల్పిస్తూ వారిని ఆదుకున్నారని, అంధులైన విద్యార్థులకు సహాయ సహకారాలు అందించారని అవార్డు ప్రదానం సందర్భంగా యూనివర్సిటీ వీసీ తెలిపారు. దినేష్ సూర్య మాట్లాడుతూ తనకు ఈ గౌరవ డాక్టరేట్ రావడం ఆనందంగా ఉందన్నారు.

అలరించిన సంగీత కార్యక్రమం



సంగీత కచేరీలో పాల్గొన్న కళాకారులు

ఏలూరు (ఆర్ఆర్‌పేట): నగరానికి చెందిన ఫైన్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో శ్రీ పంచమి (వసంత పంచమి) పర్వదినం సందర్భంగా ఆదివారం నిర్వహించిన సంగీత కార్యక్రమం ప్రేక్షకులను విశేషంగా అలరించింది. స్థానిక రామచంద్రరావు పేట శ్రీమత్ మార్కండేయ వేద పాఠశాలలో తొలుత శ్రీ సరస్వతీ దేవి పూజలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం నగరంలోని పలువురు సంగీత కళాకారులు గాత్ర, వాద్య సంగీత కచేరీ నిర్వహించారు. ఈ సందర్భంగా త్యాగరాజ, అన్నమాచార్య కీర్తనలు ఆలపించి ఆకట్టుకున్నారు. సంగీత కళాకారులు వీరా శివప్రసాద్, పరిమి సావిత్రి, చల్లపల్లి లక్ష్మీనారాయణ, డీ.నాగలక్ష్మి కచేరీ నిర్వహించారు. ఫైన్‌ఆర్ట్స్ అకాడమీ ప్రతినిధులు ఎల్.వెంకటేశ్వరరావు, దువ్వి హేమసుందర్, డీఏ కృష్ణ కుమార్, శలా కోటి వీరయ్య, గరికపాటి కాళిదాసు, ఏ.విజయలక్ష్మి, పీవీఆర్ కృష్ణ శాస్త్రి పాల్గొన్నారు.

పేదలకు సంక్షేమ ఫలాలే లక్ష్యం

- ఏలూరులో 78వ రోజు గడపగడపకూ
- ఎమ్మెల్యే ఆళ్ల నానికి ఆత్మీయ స్వాగతం

ఏలూరు టౌన్: రాష్ట్రంలో అర్హులైన ప్రతి పేదవానికీ సంక్షేమ ఫలాలు అందించటమే ప్రధాన లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన చేస్తున్నారని, ప్రజలకు మేలు చేయడమే వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ప్రధాన అజెండా అని ఏలూరు ఎమ్మెల్యే ఆళ్లనాని అన్నారు. ఏలూరు నగరంలో ఆదివారం 78వ రోజు గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని చేపట్టారు. 29వ డివిజన్‌లోని 6వ సచివాలయం పరిధిలో తాపీమేస్త్రీ కాలనీలో పాదయాత్రగా ఇంటింటికీ వెళుతూ ప్రజలతో మమేకం అయ్యారు. 29వ డివిజన్ కార్పొరేటర్ ఉచ్చుల సుజాత, వైఎస్సార్‌సీపీ నాయకులు సన్నీ చైతన్య ఆధ్వర్యంలో ఎమ్మెల్యే నానికి డివిజన్‌లోని నాయకులు, ప్రజలు ఆత్మీయ స్వాగతం పలికారు. వైఎస్సార్ విగ్రహం నుంచి ఎమ్మెల్యే నాని గడపగడపకూ వెళ్తూ మహిళలతో మాట్లాడుతూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రతీ ఇంటికీ వెళ్తూ పింఛన్, అమ్మ ఒడి, డ్వాక్రా రుణమాఫీపై ఆరా తీశారు.



ఏలూరు తాపీమేస్త్రీ కాలనీలో గడప గడపకు కార్యక్రమంలో సంక్షేమ పథకాలపై ఆరా తీస్తోన్న ఎమ్మెల్యే ఆళ్ల నాని, చిత్రంలో మేయర్ నూర్జహాన్, ఇడా చైర్‌పర్సన్ ఈశ్వరి

స్థానికంగా ప్రజలు ఎమ్మెల్యే నాని దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు నగరపాలక సంస్థ, రెవెన్యూ, విద్యుత్, గృహనిర్మాణ శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

గడప గడపకూ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆళ్ల నాని మాట్లాడుతూ.. ఏలూరు నియోజకవర్గంలో ప్రజలకు సంక్షేమ పథకాలు అందేలా ప్రత్యేక దృష్టి సారించాలని, అర్హులైన ప్రతీ ఒక్కరికీ పథకాలు అందించాల్సిందేనని అధికారులకు చెప్పారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో ఎలాంటి అవినీతి, అక్రమాలకు తావులేకుండా సంక్షేమ పథకాలు అందుతున్నాయని, టీడీపీ హయాంలో నేతల ఇళ్ళ చుట్టూ కాళ్ళు అరిగేలా తిరగాల్సి వచ్చేదని తెలిపారు. రాజకీయాలకు అతీతంగా అందరినీ సమానంగా చూస్తూ పథకాలు అందిస్తున్న ఏకైక నాయకుడు సీఎం జగనన్న మాత్రమే అన్నారు. పేదల జీవితాల్లో వెలుగులు నింపాలనే ఉద్దేశంతో ఎన్ని అడ్డంకులు ఎదురైనా సంక్షేమ పాలన కొనసాగిస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏలూరు నగర మేయర్ షేక్ నూర్జహాన్, ఇడా చైర్‌పర్సన్ మధ్యాహ్నపు ఈశ్వరి, డిప్యూటీ మేయర్లు గుడిదేశి శ్రీనివాసరావు, నూకపెయ్యి సుధీర్‌బాబు, ఏఎంసీ చైర్మన్ నెరుసు చిరంజీవి, మాజీ చైర్మన్ మంచెం మైబాబు, నగర అధ్యక్షుడు బొద్దాని శ్రీనివాస్, సీనియర్ నాయకులు మధ్యాహ్నపు బలరాం, బండారు కిరణ్, కోఆప్షన్ సభ్యులు ఎస్ఎంఆర్ పెదబాబు, మున్నుల జాన్‌గురునాథ్, కార్పొరేటర్లు నున్న స్వాతి శ్రీదేవి, జిజ్జువరపు విజయనిర్మల, యర్రంశెట్టి సుమన్, ఇమ్మానుయేల్ జయకర్, సబ్బన శ్రీనివాస్, బత్తిన విజయకుమార్, లీగల్ సెల్ నాయకులు ప్రత్తిపాటి తంబి, ఆచంట వెంకటేశ్వరరావు, దొంగ రామాంజనేయులు, మోటమర్రి సదానందకుమార్, పాలిమేర హరికృష్ణ, కొల్లిపాక సురేష్, ఆర్జి నాగేశ్వరరావు, నాగేశ్వరరావు, జిజ్జువరపు రమేష్, లూటుకుర్తి సుభాష్, పిట్టా ధనుంజయ్ తదితరులు పాల్గొన్నారు.

కాపు, తెలగ వర్గాలకు అండగా

ఏలూరు టౌన్: రాష్ట్రంలో కాపు తెలగ సామాజిక వర్గాలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అండగా ఉంటారని, సమాజంలోని అన్ని వర్గాలకు మేలు చేయడమే లక్ష్యంగా ఆయన అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని ఏలూరు ఎమ్మెల్యే ఆళ్ళ నాని అన్నారు. ఏలూరులోని క్యాంపు కార్యాలయంలో నగరంలోని 1, 2వ డివిజన్లకు చెందిన కాపు తెలగ సామాజికవర్గాల నాయకులు ఎమ్మెల్యే నానిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. నగరంలో కమ్యూనిటీ హాలు నిర్మాణానికి స్థలం కేటాయించాలని ఎమ్మెల్యే నానికి వినతిపత్రం అందజేయగా ఆయన స్థలం కేటాయింపుపై హామీ ఇవ్వటంతో వారంతా ఘనంగా సత్కరించి, కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాని మాట్లాడుతూ.. కాపు తెలగ సామాజిక వర్గానికి స్థలం కేటాయిస్తానని చెప్పారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేసి వెనుకబడిన కాపు వర్గీయులకు అండగా నిలిచారని తెలిపారు. సంక్షేమ పథకాల అమలులో మరో అడుగు ముందుకేసి మహిళల కోసం వైఎస్సార్ కాపు నేస్తం పథకానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. కాపు సామాజికవర్గంలోని పేదలకు అండగా నిలుస్తూ ఏటా రూ.15 వేల చొప్పున ఐదేళ్ళలో ఒక్కొక్కరికీ రూ.75 వేల ఆర్థిక సహాయాన్ని వైఎస్సార్ కాపు నేస్తం పేరుతో అందిస్తున్నారని తెలిపారు. కాపు బలిజ, తెలగ, ఒంటరి కులాల్లోని ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాల్లోని పిల్లల ఉన్నత విద్యకు సంబంధించి జగనన్న విదేశీ విద్యా దీవెన పథకం ఒక వరం అని ఎమ్మెల్యే నాని చెప్పారు. మీకు ఏవిధమైన సహాయం కావాలన్నా తనను స్వయంగా కలవాలని తెలిపారు.



ఎమ్మెల్యే ఆళ్ళ నానికి పుష్పగుచ్ఛం అందజేసి సత్కరించిన కాపు, తెలగ సామాజిక వర్గం నాయకులు

నేడు సెంటర్ ఫర్ హ్యూమన్ ఎక్స్‌లెన్స్ ప్రారంభం



సమావేశంలో మాట్లాడుతున్న ప్రేమాలయం అధ్యక్షుడు వెంకటేష్ గురూజీ

ఏలూరు (ఆర్ఆర్‌పేట): విద్యార్థుల్లో నిద్రాణంగా ఉన్న పాఠ్యేతర నైపుణ్యాలను, సృజనాత్మక ఆసక్తులను, సాహిత్య అభిలాషను వెలికితీసి వాటికి మరింత మెరుగుపెట్టి విద్యార్థులను కార్యోన్ముఖులను చేసే ఆలోచనతో నగరంలో సెంటర్ ఫర్ హ్యూమన్ ఎక్స్‌లెన్స్ అనే సంస్థను ప్రారంభిస్తున్నామని నగరంలోని ప్రేమాలయం వృద్ధుల ఆశ్రమం అధ్యక్షుడు వెంకటేష్ గురూజీ తెలిపారు. ఆదివారం స్థానిక గో సంరక్షణ సమితి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు సలక్షణమైన శిక్షణ ఇచ్చి వారిలో నైతిక విలువలు పెంపొందించే క్రమంలో ఈ సంస్థ తన కార్యాచరణను అమలు చేస్తుందన్నారు. ఈ కేంద్రంలో ప్రముఖ విద్యా, సామాజిక, మనస్తత్వ నిపుణుల ఆధ్వర్యంలో విద్యార్థులకు మానసిక వికాసానికి దోహదపడేలా తగిన శిక్షణా కార్యక్రమాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ కేంద్రాన్ని సీబీఐ మాజీ జేడీ వీవీ లక్ష్మీ నారాయణ సోమవారం ప్రారంభిస్తారన్నారు. సమావేశంలో ప్రేమాలయం కార్యదర్శి ఎంఎస్‌వీ మురళీకృష్ణ, కార్యవర్గ సభ్యులు జీఎస్ వీవీ రామారావు, ఎంజీఎస్ వెంకటరత్నం పాల్గొన్నారు.

ఆర్టీసీ సమాచారం

ఏలూరు ఆర్టీసీ డిపో నుంచి దూరప్రాంతాలకు వెళ్లే బస్సుల సమయాలు, రిజర్వేషన్ వివరాలు

ఏసీ బస్సులు..

బస్సు రూటు	సమయం	అందుబాటులో ఉన్న సీట్లు
ఏలూరు –బీహెచ్‌ఈఎల్ వయా విజయవాడ (ఇంద్ర)	21.00	25
ఏలూరు –బీహెచ్‌ఈఎల్ వయా ఖమ్మం (ఇంద్ర)	21.00	33
ఏలూరు – బీహెచ్‌ఈఎల్ (అమరావతి)	22.00	35
ఏలూరు – తిరుపతి(ఇంద్ర)	19.00	34

సూపర్ లగ్జరీ

బస్సు రూటు	సమయం	సర్వీస్ నంబర్	అందుబాటులో ఉన్న సీట్లు
ఏలూరు –బీహెచ్‌ఈఎల్	21.45	4820	12
ఏలూరు –బీహెచ్‌ఈఎల్ వయా కే.కోట	19.30	4796	15
ఏలూరు –బీహెచ్‌ఈఎల్ వయా రామచంద్రపురం	19.45	4798	13
ఏలూరు –జీడిమెట్ల వయా ఖమ్మం	20.15	4802	33
ఏలూరు –ఈసీఐఎల్	22.30	4814	11
ఏలూరు – బీహెచ్‌ఈఎల్	22.15	34820	12
ఏలూరు –బీహెచ్‌ఈఎల్	09.00	4794	29
ఏలూరు – విశాఖపట్నం	12.00	4840	34
ఏలూరు –విశాఖపట్నం	22.00	4838	33
ఏలూరు – తిరుపతి	16.00	4830	30

కూరగాయల ధరలు

ఏలూరు నగరంలోని రైతు బజార్లలో కూరగాయల ధరలు

కూరగాయలు	కిలో ధర	కూరగాయలు	కిలో ధర
టమాటాలు	20	అరటి కాయ (1)	05–07
వంకాయలు (గులాబీ)	20	చిక్కుడు కాయలు	68
వంకాయలు (కాంతులు)	22	చామదుంపలు	64
వంకాయలు (తెలుపు)	26	ములక్కాడలు	08–10
బెండకాయలు	40	కంద	46
పచ్చిమిర్చి	28	బీట్‌రూట్	34
కాకర కాయలు	30–34	కీరా దోస	30
బీరకాయలు	40	ఫ్రెంచ్‌బీన్స్	90
బీరకాయలు (పందిరి)	48	అల్లం	100
క్యాబేజీ	18	కొత్తిమీర (కట్ట)	20
క్యారెట్	38	పాలకూర	10
దొండకాయలు	34	చుక్కకూర	10
బంగాళదుంపలు	20	తోటకూర	10
ఉల్లిపాయలు	20	గోంగూర	08
గోరుచిక్కుడు	44	పుదీనా	05
దోసకాయలు	28–38	బఠాణి	60
ఆనబకాయ (1)	10–15	క్యాప్సికమ్	66
పొట్లకాయ(1)	15	చిలకడదుంప	24

నూకాలమ్మ ఆలయంలో అన్నదానం



శ్రీ నూకాలమ్మ అమ్మవారి ఆలయం వద్ద అన్నదానం చేస్తున్న దృశ్యం

ఏలూరు (ఆర్ఆర్‌పేట): నగరంలోని వివిధ ఆలయాల్లో ఆదివారం నిర్వహించిన అన్న సమారాధన కార్యక్రమాల్లో ఏలూరు నగరపాలక సంస్థ కో–ఆప్షన్ సభ్యుడు ఎస్ఎంఆర్ పెదబాబు పాల్గొన్నారు. తొలుత స్థానిక 43వ డివిజన్‌లో ఇటీవల ముగిసిన శ్రీ నూకాలమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలను పురస్కరించుకుని ఆదివారం నిర్వహించిన అన్న సమారాధన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా తొలుత అమ్మవారికి ప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరం అన్నసమారాధన కార్యక్రమాన్ని ప్రారంభించి భక్తులకు అమ్మవారి ప్రసాదం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో 43వ డివిజన్ కార్పొరేటర్ జనపరెడ్డి కనకరాజేశ్వరి కృష్ణ, ఆలయ కమిటీ చైర్మన్ నక్క నాగేశ్వర రావు, గొంతిన రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. అనంతరం స్థానిక 7వ డివిజన్ బెనర్జీపేట పార్కులో బెస్త యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ కావమ్మ తల్లి, మారయ్య స్వామి వార్ల 13వ వార్షికోత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన అన్న సమారాధన కార్యక్రమాన్ని పెదబాబు ప్రారంభించారు.

అల్లూరి కళా రూపాల సంకలనం ఆవిష్కరణ

ఏలూరు (టూటౌన్): ప్రజా నాట్యమండలి రూపొందించిన మన్యం విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు కళారూపాల సంకలనం పుస్తకాన్ని ఎమ్మెల్సీ షేక్ సాబ్జీ చేతుల మీదుగా స్థానిక సీఐటీయు జిల్లా కార్యాలయంలో ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడిన అల్లూరి పోరాట స్ఫూర్తిని ప్రజానాట్యమండలి కళారూపాల ద్వారా ప్రజల్లోకి తీసుకు వెళుతుందని సాబ్జీ తెలిపారు. అల్లూరి సీతారామరాజు యువజన సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు పడాల వీరభద్రరావు, బుర్రకథ పితామహుడు షేక్ నాజర్ కుమారుడు బాబూజీలు మాట్లాడుతూ కళాకారులు, కవులు చరిత్రలను తమ రచనల ద్వారా కళారూపాల ద్వారా ప్రజలకు చేరవేసే వారధి లాంటి వారని అన్నారు. కార్యక్రమంలో సాహిత్య పరిశోధకుడు లంకా వెంకటేశ్వర్లు, ప్రజానాట్యమండలి జిల్లా ఉపాధ్యక్షుడు నాగాస్త్ర, రుద్రరాజు ఫౌండేషన్ అధ్యక్షుడు ఆర్వీఎస్ రాజు, మంతెన సీతారాం, దేవరకొండ వెంకటేశ్వర్లు, ఎండీ ఖాజావలీ, పెదపాటి రామకృష్ణ, కొండా రవి, షేక్ ముస్తాఫా ఆలీ తదితతరులు మాట్లాడారు. అల్లూరి సీతారామారాజు 125వ జయంతి సందర్భంగా కేంద్ర ప్రభుత్వం స్మారక నాణాలను విడుదల చేయాలని తీర్మానించారు.

బీజేపీ అక్రమాలను తిప్పికొడతాం

ఏలూరు (ఆర్ఆర్‌పేట): దేశంలో బీజేపీ ప్రభుత్వం చేస్తున్న అక్రమాలను పోరాటాలతో తిప్పికొడతామని ఏలూరు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు రాజనాల రామ్మోహనరావు స్పష్టం చేశారు. రాహుల్ గాంధీ పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేయడాన్ని నిరసిస్తూ ఆదివారం జిల్లా కాంగ్రెస్ ఆధ్వర్యంలో స్థానిక పడమర వీధి గాంధీ మైదానం వద్ద నిరాహార దీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాహుల్ గాంధీపై పెట్టిన అక్రమ కేసులో ఆయనకు జైలు శిక్ష విధించడం బీజేపీ కుతంత్రమేనన్నారు. రాహుల్ పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేసి బీజేపీకి వ్యతిరేకంగా ఉన్న ప్రతిపక్షాల నాయకుల గొంతు నొక్కడానికి తెగించిందన్నారు. అక్రమ కేసులతో తాత్కాలిక ప్రయోజనాలు పొందగలరేమో కానీ చివరకు సత్యం, ధర్మమే గెలుస్తుందన్నారు. కుట్ర, కుతంత్రాల బీజేపీకి కాంగ్రెస్ పార్టీ భయపడదని తెలిపారు. కార్యక్రమంలో పీసీసీ కో–ఆర్డినేటర్ సత్యేంద్ర బాబు, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొల్లి రామసూరి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.